క్లుప్తంగా

ఘనంగా టీజీవీపీ ఆవిర్భావ దినోత్సవం

నిజామాబాద్అర్బన్: నగరంలో బుధవారం తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ర్యాలీ నిర్వహించి, విద్యార్థులతో జెండా ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి కళ్యాణ్‌రామ్ మాట్లాడుతూ.. తెలంగాణ విద్యార్థి పరిషత్ నేటి వరకు ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేసిన దాఖలాలు లేవన్నారు. నాయకులు నగేష్, వినయ్, సుజిత్, నిఖిల్, అఖిల్, ధర్మేందర్, మహేష్, సిద్ధూ, సర్వేష్ పాల్గొన్నారు.

బీఎస్పీ బలోపేతానికి కృషి చేయాలి



నిజామాబాద్ రూరల్: మోపాల్ మండలంలో బీఎస్పీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పార్టీ రూరల్ ఇన్‌చార్జి నీరడి లక్ష్మణ్ అన్నారు. మోపాల్‌లో బుధవారం పార్టీ మండల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామగ్రామాన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని యువతకు పిలుపునిచ్చారు. అనంతరం మండల కమిటీని ఏర్పాటు చేసి, ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా రోడ్డ అనిల్, ఉపాధ్యక్షుడిగా బైండ్ల సతీష్, జనరల్ సెక్రెటరీగా సుంకరి జల్పత్,సెక్రెటరీగా ఆసది ప్రసాద్, కోశాధికారిగా ప్రదీప్ యాదవ్ నియమితులయ్యారు. నియోజకవర్గ కార్యదర్శి ప్రభుదాస్, యువకులు పాల్గొన్నారు.

బకాయిల విడుదలపై హర్షం



నిజామాబాద్అర్బన్: ఉపాధ్యాయుల జీపీఎఫ్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడంతో పీఆర్టీయూ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డికి, ఆర్థికశాఖ మంత్రి భట్టివిక్రమార్కకు, పీఆర్టీయూ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డికి జిల్లా పీఆర్టీయూ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కిషన్ పేర్కొన్నారు. నగరంలోని సంఘ కార్యాలయంలో బుధవారం వారు మాట్లాడారు. అలాగే మిగిలిన బకాయిలను కూడా త్వరితగతంగా విడుదల చేయాలని కోరారు. కిషన్, శంకర్, జలంధర్, వెంకటేశ్వర్‌గౌడ్, వర ప్రసాద్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి



నిజామాబాద్అర్బన్: జిల్లాలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు విద్యార్థులతో కలిసి నగరంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ నాయకులు దేవిక, మనోజ్, దుర్గాప్రసాద్, శ్రీజ, సాయి విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు సరికాదు

నిజామాబాద్ అర్బన్: ఏబీవీపీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని ఏబీవీపీ ఇందూర్ విభాగ్ కన్వీనర్ శశి అన్నారు. నగరంలోని ఏబీవీపీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమ కార్యాలయంలో ఏబీవీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తుంటే, పోలీసులు అసత్య సమాచారంతో ఏబీవీపీ కార్యకర్తలను, నాయకులను అరెస్టు చేశారన్నారు. ప్రభుత్వం ఎన్ని బెదిరింపులకు పాల్పడినా ఏబీవీపీ నాయకులు భయపడే ప్రసక్తి లేదని ఆయన పేర్కొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	100,200	వెండి(కిలో)	1,20,000
22 క్యారెట్స్	92,500		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	160
	(కిలోకు)	లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	30	60	గాజరుగడ్డ	35	60
బెండకాయ	30	60	పచ్చిమిర్చి	50	90
బీరకాయ	25	50	దోసకాయ	15	30
దొండకాయ	15	30	ఆలుగడ్డ	25	50
బీర్నీసుకాయ	70	100	గోబిగడ్డ	20	40
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	25	50	కరివేపాకు	40	60
మెంతికూర	50	90	చామగడ్డ	30	60
కొత్తిమీర	35	60	చిక్కుడుకాయ	35	60
పుదీనా	40	80	గోరుచిక్కుడు	35	60
క్యాప్సికం	50	90			

–సుభాష్‌నగర్

శాశ్వత పరిష్కారం చూపేదెప్పుడు?

ఇందూరులో అస్తవ్యస్తంగా ట్రాఫిక్
- డివైడర్లతోనే సరిపుచ్చుతున్న పోలీసులు
- నగరంలోని కొన్ని ప్రాంతాల్లో అవసరం లేకున్నా వన్‌వేల ఏర్పాటు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



ఖలీల్‌వాడి-బస్టాండ్ వెళ్లేదారిలో ఏర్పాటు చేసిన బారికేడ్లు

నిజామాబాద్ సిటీ: ఇందూరు నగరం ట్రాఫిక్ చక్రవ్యూహంలో కొట్టుమిట్టాడుతోంది. ఇరుకైన రోడ్లు, ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు, రోడ్లమీదనే వాహనాల పార్కింగ్‌లతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పనుల మీద బయటకు వెళ్లేవారికి కష్టాలు తప్పడం లేదు. వన్‌వేలతో ట్రాఫిక్ పోలీసులు చెక్ పెడుతున్నా శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమవుతున్నారు.

రద్దీ ప్రాంతాల్లో..

నగరంలో రద్దీ ప్రాంతాలు చాలానే ఉన్నాయి. వాటిలో ఖలీల్‌వాడీది మొదటి స్థానం, తర్వాత బస్టాండ్ ఏరియా, బోధన్ బస్టాండ్, దేవీ రోడ్డు, మార్కెట్ రోడ్డు, వీక్లీమార్కెట్, కంఠేశ్వర్, ఆర్‌ఆర్ చౌరస్తా వంటి పలు రోడ్లపై విపరీతమైన రద్దీ ఉంటోంది. ఈ రోడ్ల గుండా వెళ్తూ సమయానికి గమ్యం చేరాలంటే గగనంగా మారింది. నగరంలో ప్రధానంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విపరీతమైన రద్దీ ఉంటోంది. ప్రధాన రహదారులతోపాటు చిన్న చిన్న గల్లీల్లో కూడా ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. పాఠశాలల సమయంతోపాటు ఆఫీసులకు వెళ్లే సమయం కావడంతో రోడ్లమీద గంటల తరబడి ట్రాఫిక్‌జామ్ అవుతోంది. సాయంత్రం సమయంలో కూడా కొన్ని చోట్ల విపరీతమైన ట్రాఫిక్ ఉంటోంది.



ఖలీల్‌వాడిలో ఫుట్‌పాత్ ఆక్రమణ

తాత్కాలిక ఏర్పాట్లే..

ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ట్రాఫిక్ పోలీసులు నిత్యం శ్రమిస్తున్నారు. కొన్ని ప్రధాన రోడ్లలో మాత్రం డివైడర్లు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న రోడ్లలో వన్‌వేలు అవసరమే కానీ, కొన్ని చిన్న చిన్న గల్లీల్లో కూడా వన్‌వేలు ఏర్పాటుచేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లక్ష్మారెడ్డి ఆస్పత్రి ఎదురుగా రోడ్డు మూయడంతో అరకిలోమీటరు వెళ్లి తిరిగి రావాల్సి వస్తోంది. ఖలీల్‌వాడీలో ఆస్పత్రులు ఎక్కువ. అసలే ఇరుకైన రోడ్లు కావడంతో డివైడర్లు పెట్టడంతో అత్యవసర సమయాల్లో వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



లక్ష్మారెడ్డి ఆస్పత్రి ఎదుట మూసివేసిన యూటర్న్

ఆక్రమణలపై పట్టింపు కరువు..

ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తూ వ్యాపారాలు చేస్తున్న వారిని బల్దియా అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఖలీల్‌వాడీలోని ఆస్పత్రులు ఉన్న ప్రతీచోట ఫుట్‌పాత్‌లు ఆక్రమణకు గురయినవే. ఓ ఆస్పత్రి వైద్యుడు ఏకంగా ఫుట్‌పాత్ మీదనే కుర్చీలు వేసి పేషెంట్లను గంటల తరబడి కూర్చోబెడుతున్నా పట్టించుకోవడం లేదు. అలాగే రద్దీ ప్రాంతాల్లో వాహనాలకు సరిపడా పార్కింగ్ స్థలాలు లేక రోడ్లమీదనే నిలిపి ఉంచుతున్నారు. గంటల తరబడి వాహనాలు రోడ్లమీదనే ఉంచడంతో ట్రాఫిక్ పెరుగుతోంది. వ్యాపార సముదాయాల్లో కూడా సెల్లార్‌లు పార్కింగ్ కోసం వినియోగించడం లేదు. పెయిడ్ పార్కింగ్‌లు కూడా లేవు. బల్దియా అధికారులు పెయిడ్ పార్కింగ్ దిశగా ఆలోచించాలి. ఫుట్‌పాత్‌లు కేవలం పాదచారులకు మాత్రామే ఉంటే.. ట్రాఫిక్ సమస్య సగం వరకు తగ్గుముఖం పడనుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, నగర ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

ట్రాఫిక్‌ను నియంత్రించాలి..



నిజామాబాద్ నగరంలో కూడా హైదరాబాద్ మాదిరి ట్రాఫిక్ సమస్య పెరిగిపోతోంది. ఖలీల్‌వాడీ, దేవీరోడ్డు, బస్టాండ్, వీక్లీ మార్కెట్, నెహ్రూపార్కు, గాం. దీచౌక్ వంటి చోట్ల గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఎమర్జెన్సీగా వెళ్లేవారికి తిప్పలు తప్పడం లేదు. అధికారులు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.
–బాజిరెడ్డి రమాకాంత్, వినాయక్‌నగర్

ఫుట్‌పాత్‌లు ఆక్రమిస్తే చర్యలు..



ఫుట్‌పాత్‌లు పాదచారుల కోసం ఏర్పాటుచేసినవి. వాటిని ఎవరూ ఆక్రమించవద్దు. ఫుట్‌పాత్‌లు సాఫీగా ఉంటే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయి. రోడ్లను ఆక్రమించి దుకాణదారులు తమ వస్తువులు ఉంచవద్దు. సెల్లార్‌లను కేవలం పార్కింగ్ కోసమే వినియోగించాలి. త్వరలో స్పెషల్‌డ్రైవ్ చేపట్టి ఆక్రమణలపై చర్యలు తీసుకుంటాం.
–టి.శ్రీనివాస్, ఏసీపీ, బల్దియా

సెల్లార్ పార్కింగ్ ఉండాల్సిందే..



వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందే. రోడ్ల మీద అక్రమ పార్కింగ్ చేస్తే చలాన్లు తప్పవు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో వన్‌వేలు ఏర్పాటు చేశాం. బల్దియా, ఆర్‌అండ్‌బీతో కలిసి ట్రాఫిక్ విభాగం సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం. బహుళ అంతస్తుల భవనాలకు సెల్లార్ పార్కింగ్ ఉండాల్సిందే.
–మస్తాన్ అలీ, ఏసీపీ ట్రాఫిక్

రాజకీయ చైతన్యం కోసమే శిక్షణా శిబిరాలు

- ఆదివాసీలు, గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలి
- డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ మానాల మోహన్ రెడ్డి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

నిజామాబాద్ సిటీ: సామాజికంగా, రాజకీయంగా వెనుకబడ్డ ఆదివాసీలు, గిరిజనులకు రాజకీయ చైతన్యం కల్పించేందుకు శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేశామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని హోటల్ హరితలో బుధవారం రెండో రోజు ఆదివాసీ గిరిజన కాంగ్రెస్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా శిక్షణా తరగతులు కొనసాగాయి. మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయంలో ఎంత తెలిసినా ఇంకా తెలుసుకోవాల్సింది ఎంతో ఉందన్నారు. శిబిరానికి పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ హాజరై, పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ గిరిజన జిల్లా చైర్మన్ కెతావత్ యాదగిరి, నాయకులు రాహుల్‌బాల్, తేజావత్ బెల్లయ్య నాయక్, చంద్రునాయక్, కెతావత్ ప్రకాష్ నాయక్, మోహన్ నాయక్, సురేష్ నాయక్, సుభాష్ జాదవ్, చాంగుబాయి, దివ్యభారతి, మల్లీశ్వరి, చంద్రకళ ఉన్నారు.

నిధులు మంజూరు చేయాలి



తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, స్టేట్ ఆల్ యూనివర్సిటీస్ కన్వీనర్ జీవన్ డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్సిటీల్లో సరైన మౌలిక వసతులు, ఇన్ఫ్రాస్టక్చర్ లేకపోవటం సిగ్గుచేటని, ప్రభుత్వం వెంటనే ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలన్నారు. నాయకులు శశి, అమృత్ చారి, మోహన్, పర్థ్వీ, సమీర్, అక్షయ్, మనోజ్, అశోక్, లెనిన్, అబిల్, సంతోష్, సాయి, శివ, విజయ్, ప్రేమ్, నితిన్, తరుణ్, రాజేందర్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విధులు నిర్వహించే డ్రైవర్లు నూతన కమిటీని ఎన్నుకున్నారు. బల్దియాలోని వెహికిల్ పార్కులో బుధవారం జరిగిన సమావేశంలో వారు కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా ఏక్‌నాథ్, ప్రధాన కార్యదర్శిగా రవికిరణ్, కోశాధికారిగా వినోద్, కార్యదర్శిగా రమణారెడ్డిలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

పదవీ విరమణ సన్మానం

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల ప్రత్యేకాధికారి యోహాన్‌కు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో రాజ్‌వీర్, ఎంపీవో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. యోహాన్ డిచ్‌పల్లి మండలానికి చేసిన సేవలు మరవలేనివని కొనియాడారు. సూపరింటెండెంట్ లింగం నాయక్, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఏపీవో మంజుల, ఏపీఎం రజిత, ప్రభు, అశ్వక్ తదితరులు పాల్గొన్నారు.

సీడ్ బాల్స్ తయారీ

నిజామాబాద్ రూరల్:నగరంలోని శంకర్‌భవన్ హైస్కూల్ లో బుధవారం సిరివెన్నెల గ్రీన్ సొసైటీ వ్యవస్థాపకులు రా వుట్ల జనార్ధన్ విద్యార్థుల చేత 5వేల సీడ్ బాల్స్ తయారుచేయించారు. అనంతరం వాటి లాభాల గురించి వివరించా రు. కార్యక్రమంలో హెచ్ఎం మల్లేశం, ఉపాధ్యాయులు గంగాకిషన్, శైలేష్, రాజయ్య, రజిని, మాధవి, రమేష్, శాంతాబాయి తదితరులు ఉన్నారు.

జాతీయస్థాయి యోగా పోటీల్లో ప్రతిభ

నిజామాబాద్‌నాగారం: గోవాలో ఇటీవల జరిగిన జాతీయస్థాయి యూత్ స్పోర్ట్స్ కాంపిటీషన్, యోగా పోటీల్లో జిల్లాకు చెందిన విజయ్ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు అండర్-10 బాలుర విభాగంలో, అండర్-12, 14, 17 బాలికల విభాగంలో మొదటిస్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారు. యోగా శిక్షకురాలు రజితను, వివిధ విభాగాల్లో పతకాలు సాధించిన విద్యార్థులను బుధవారం అకాడమిక్ డైరెక్టర్ వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ సుజాత, ప్రిన్సిపాల్ విజేత అభినందించారు.

ఘనంగా పదవీ విరమణ సన్మానం



పదవీ విరమణ పొందిన అధికారులతో కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

నిజామాబాద్అర్బన్: నేడు పదవీ విరమణ చేయనున్న పలువురు అధికారులకు నగరంలోని కలెక్టరేట్‌లో బుధవారం సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, పదవీ విరమణ చేస్తున్న జిల్లా కార్మిక శాఖ అధికారి యోహాన్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు జగన్నాథచారీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఏపీవోలు లక్ష్మారెడ్డి, రమణను సత్కరించి, జ్ఞాపికలు బహూకరించారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కిషన్, కార్యదర్శి అమృత్ కుమార్, డీఆర్డీవో సాయాగౌడ్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

లారీ, బస్సు ఢీ: కండక్టర్‌కు గాయాలు



నిజామాబాద్ రూరల్: కంఠేశ్వర్ బైపాస్ చౌరస్తా వద్ద బుధవారం తెల్లవారు జామున ఆర్టీసీ బస్సు, లారీ ఢీకొన్న ఘటనలో కండక్టర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. రూరల్ ఎస్‌హెచ్‌వో మహ్మద్ ఆరీఫ్ తెలిపిన వివరాలు ఇలా.. జిల్లా కేంద్రం నుంచి ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు హన్మకొండకు బయలుదేరింది. బైపాస్ చౌరస్తా వద్ద ఎలక్ట్రిక్ బస్సు, ఆర్మూర్ వైపు వెళ్తున్న లారీ పక్కపక్కన ఢీకొన్నాయి. ఈ ఘటనలో కండక్టర్‌కు స్వల్ప గాయాలు కాగా చికిత్స నిమిత్తం అతడిని జిల్లా ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. బస్సుల్లో ఒక్కరే ప్రయాణికుడు ఉన్నట్లు తెలిసింది. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు రెండు వాహనాలను పక్కకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

కంజరలో స్కూటీ చోరీ

నిజామాబాద్ రూరల్: మోపాల్ మండలం కంజర గ్రామంలో ఓ స్కూటీ చోరీకి గురైంది. ఎస్‌హెచ్‌వో సుస్మిత తెలిపిన వివరాలు ఇలా.. గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ బుధవారం ఉదయం తన పొలం వద్దకు స్కూటీపై వెళ్లాడు. అనంతరం స్కూటీకి తాళాలు అలాగే ఉంచి రోడ్డుపై పార్కు చేసి పొలానికి వెళ్లాడు. తిరిగి వచ్చేసరికి స్కూటీ కనబడకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

మొరం టిప్పర్ పట్టివేత

నిజామాబాద్ రూరల్: మోపాల్‌లో అనుమతులు లేకుండా మొరాన్ని తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నట్లు ఎస్‌హెచ్‌వో సుస్మిత తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక, కలపను, మొరంను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. టిప్పర్‌ను సీజ్ చేసి నిందితుడిపై కేసు నమోదు చేశామన్నారు.

వ్యభిచార గృహంపై టాస్క్‌ఫోర్స్ దాడి

ఖలీల్‌వాడి: నగరంలోని నాగారం 80 క్వార్టర్స్‌లో వ్యభిచార గృహంపై టాస్క్‌ఫోర్స్ ఇన్‌చార్జి ఏసీపీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ సీఐ అంజయ్య, ఎస్సైలు గోవింద్, శివరాం దాడి చేసినట్లు ఐదో టౌన్ ఎస్సై గంగాధర్ తెలిపారు. ఇద్దరు నిర్వాహకులు, ఇద్దరు విటులు, ఐదుగురు మహిళలు, 9 సెల్‌ఫోన్లు, రూ. 93,250 నగదు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

కుక్కదాడిలో గాయాలు

సిరికొండ: మండలంలోని తాటిపల్లి గ్రామంలో కుక్కదాడిలో పలువురికి గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. మంగళ, బుధవారాల్లో ఓ కుక్క ఎనిమిదిని కరిచింది. కుక్కదాడిలో తీవ్రంగా గాయపడిన మాలావత్ రాంరెడ్డిని చికిత్స నిమిత్తం నిజామాబాద్‌కు తరలించినట్లు తెలిపారు.

సీపీ కార్యాలయానికి ఇద్దరి అటాచ్

ఖలీల్‌వాడి: నగరంలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ ఫ యాజ్, హోంగార్డు షాకీర్‌ను కమిషనర్ కా ర్యాలయానికి అటాచ్ చేస్తూ సీపీ పోతరాజు సాయిచైతన్య బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కానిస్టేబుల్, హోంగార్డు అటాచ్ అంశం ట్రాఫిక్ విభాగంలో చర్చనీయాంశమైంది.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



మైలారంలో గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి



జక్రాన్‌పల్లిలో రాజారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భూపతి రెడ్డి

ధర్పల్లి: పేదల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. మండలంలోని రామడుగు సొసైటీ ఆధ్వర్యంలో మైలారంలో నిర్మించనున్న 400 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబమే లాభపడింది తప్ప, పేదలకు న్యాయం జరగలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి తీరుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని సూచించారు. పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, నాయకులు ఆర్మూర్ బాలరాజ్, నర్సయ్య, లింగారెడ్డి, మిట్టపల్లి గంగారెడ్డి, మనోహర్ రెడ్డి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతిఒక్కరికి రేషన్ కార్డులు..

జక్రాన్‌పల్లి: అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో బుధవారం వ్యాపారవేత్త, సామాజికవేత్త గడ్డం రాజారెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజానికి రాజారెడ్డి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. సాయిరెడ్డి, శేఖర్ గౌడ్, చిన్నారెడ్డి, కాటిపల్లి నర్సారెడ్డి, వసంతరావు, చిన్న సాయిరెడ్డి, లక్ష్మణ్ ఉన్నారు.

రైతులు విద్యుత్ మరమ్మతులు చెయ్యొద్దు



లింగసముద్రంలో పొలంబాట నిర్వహిస్తున్న విద్యుత్ అధికారులు



లోలం గ్రామంలో..

డిచ్‌పల్లి/ఇందల్వాయి: పంటపొలాల వద్ద రైతులు సొంతంగా విద్యుత్ మరమ్మతులు చేపట్టవద్దని విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు. మండలంలోని బర్దిపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోగల లింగసముద్రంలో బుధవారం రూరల్ ఏడీఈ ఆర్ బాలేష్ కుమార్, బర్దిపూర్ ఏఈ రాజేందర్ ఆధ్వర్యంలో పొలంబాట నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పించారు. విద్యుత్ సరఫరాలో సమస్యలు ఉంటే విద్యుత్ సిబ్బందిని సంప్రదించాలని, 5హెచ్ పీ, 7.5 హెచ్‌పీకి మార్చుకున్న ఎలాంటి అదనపు రుసుము లేకుండా మారుస్తామని ఏడీఈ బాలేష్ కుమార్ తెలిపారు. అలాగే ఇందల్వాయి మండలం లోలం గ్రామంలో ఏఈ జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో అధికారులు పొలంబాట నిర్వహించారు. రైతులకు విద్యుత్ శాఖ అందిస్తున్న సేవలు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉన్నా 1912 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం పోరుబాట



మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

నిజామాబాద్ సిటీ: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనిపక్షంలో సమస్యల పరిష్కారానికి సీపీఎం పోరుబాట పట్టనుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. జిల్లాకేంద్రంలోని నాందేవ్‌వాడలోగల సీపీఎం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయన్నారు. కుల, మతాల మధ్య చిచ్చుపెడుతూ బీజేపీ మతోన్మాద వైఖరి అవలంభిస్తుందన్నారు. నాయకులు రమణ, వెంకట్రాములు, ప్రసాద్, నూర్జహాన్, రమేశ్ బాబు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలకు మృతదేహం అప్పగింత

నిజామాబాద్ సిటీ: సీపీఎం కార్యవర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు భార్య విజయదుర్గ పార్థివ దేహాన్ని బుధవారం ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అప్పగించారు. అంతకుముందు నాగారంలోని పెద్ది వెంకట్రాములు నివాసంలో విజయదుర్గ భౌతికకాయానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. కమ్యూనిస్టులు ప్రజల కోసమే పుట్టి వారికోసమే తుది శ్వాస విడుస్తున్నారన్నారు. నాయకులు భాస్కర్, తీగల సాగర్, ప్రసాద్, రమణ, వెంకట్ రాములు, రమేష్, రమేష్ బాబు, నూర్జహాన్, వెంకటేష్, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని జిల్లా ఇన్‌ఫర్‌మేషన్ అధికారి ఎస్ మధు అన్నారు. మినిస్ట్రీ ఆఫ్ రోడ్స్ అండ్ ట్రాన్స్‌పోర్ట్స్, నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్(ఐఆర్‌ఏడీ)లో రాష్ట్రంలోనే మొదటిసారి ప్రైవేట్ ఆస్పత్రుల నమోదు ప్రక్రియను బుధవారం రాత్రి నగరంలో నిర్వహించారు. మిగతా ఆస్పత్రుల వాటిని కూడా త్వరలో నమోదు పూర్తి చేస్తామన్నారు. ఇట్టి దరఖాస్తులను ఉపయోగించుకొని ప్రమాదాలను విశ్లేషిస్తున్నామన్నారు.



సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)

Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

9010585333
9849180084
9966958559
7893150102
9848956776
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899